

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లో భాగంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు అధికారులను ఆదేశించారు. శనివారం కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల హౌసింగ్ నిర్మాణాల పరిస్థితులపై హౌసింగ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఎఇపి వి వి సత్యనారాయణ మూర్తి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జి.వెంకటేశ్వరరావు, రామచంద్రపురం డివిజన్ హౌసింగ్ ఇఇ మల్లికార్జునరావు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడి తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది, పిల్లలు బడికి ఆకర్షితుల అయ్యేవిధంగా బడి బయట పిల్లలు లేకుండా విద్యాశాఖ అధికారులు వాలంటీర్లు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని విద్యాశాఖ అధికారులు పంచాయతీరాజ్, సర్వ శిక్ష అభియా న్, గ్రామీణ సరఫరా విభాగం మరియు పారిశుధ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి పాఠశాలల్లో పిల్లల ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌ను ఖచ్చితమైన సమాచారంతో నిర్వహించాలని ఆదేశించారు.

వెబ్సైట్ నిర్వహణలో సందేహాలు ఉంటే ముందుగా నివత్తి చేసుకొని వాలంటీర్ల సమన్వయంతో కచ్చితత్వంతో డేటా నింపాలని బడి బయట పిల్లలు ఎవరూ లేకుండా ఎంఇఒలు, వాలంటీర్లు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నా రు. జగనన్న విద్యా కానుకలు సరఫరా స్థితిగతులపై సమీక్షించారు అదేవిధంగా జగనన్న విద్యా కానుకలు బయోమెట్రిక్ అదేంట్లి కేషన్, స్థితిగతులపై సమీక్షించారు ఎన్రోల్మెంట్ నిష్పత్తుల పై 11, 12 తరగతుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ పై సమీక్షించారు. డిజిటల్



అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

క్లాస్ రూమ్‌లో పాఠశాల్లో వసతులు మెరుగుపరుస్తూ మొదటి ప్రాధాన్యతగా రన్నింగ్ వాటర్ తో మరుగుదొడ్లు, ఎలక్ట్రిఫికేషన్ రిపేర్లు కిచెన్ కిచెన్ షెడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జగనన్న అమ్మఒడి కార్యక్ర మాలపై కూడా సమీక్షించారు. ప్రయివేటు పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు ఇండెంట్లు కూడా సమీక్షించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. పదవ తరగతిలో రెగ్యులర్‌గా మరియు సప్లమెంటరీ ద్వారా పాసైన విద్యార్థులందరూ 11, 12 తరగతులు, ఐటిఐ పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ తదితర విద్యాసంస్థల్లో ఎన్‌రోల్ కాబడేలా చర్యలు తీసుకోవా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలను ప్రవేశపెట్టి విద్యా వ్యాప్తికి ఎంతో పాటుపడుతుందని ఆ దిశగా అధికారులు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇలు కె. చంటిబాబు, కష్ణారెడ్డి, డిఇఒ కమల కుమారి, సచివాలయం నోడల్ అధికారి భీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై ధర్నా

పాల్గొన్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యుత్ చార్జీలు పెంపుదలను నిరసిస్తూ ముమ్మిడివరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుదే దుర్గాప్రసాద్ ప్రతినిధిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల విద్యుత్ బిల్లులు షాక్ కొట్టే విధంగా ఉన్నాయని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీలు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. గత సంవత్సరం కరెంట్ బిల్లు చార్జీ పెంచి రూ.1400 కోట్ల భారం మోపిందని అన్నారు. శ్లాబ్ లో మార్పు చేశారని గత 15 నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు చార్జీ పేరుతో జనం నెత్తిమీద తాజాగా రూ.6వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. నాలుగేళ్లలో రూ.25 వేల కోట్ల ప్రజలపై భారం మోపరని అన్నారు. ఈ నెల బిల్లు 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్‌కి రూ.20 పైసలు చొప్పున, 2021 మే నెల వాడిన విద్యుత్‌కు యూనిట్ కి మరో రూ.20పైసలు చొప్పున, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకు రూ.40 పైసల చొప్పున మొత్తం యూనిట్‌కు రూ.80 పైసలు చొప్పున జనంపై భారం వేశారని మండిపడ్డారు. ఇప్పుడు వరకు రెండేళ్లకు, మూడేళ్లకు కరెంట్ చార్జీలు పెంచేవారు



ముమ్మిడివరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాల నాయకుల ధర్నా

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయి జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంట్ చార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చారని అన్నారు. సిపిఐ నాయకులు శిలం వెంకటేశ్వరరావు,సిపిఎం ముమ్మిడివరం మండల కార్యదర్శి సకిలే సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ కోతులతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు లేనిపోని భారాలేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం జెఇకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాము బాలయ్య, దొమ్మేటి వీరరాఘవులు, లక్ష్మణరావు, విత్తనాల ఏడుకొండలు, సిపిఐ నాయకులు వనచర్ల విజయ్ కుమార్, పలివేల రాంబాబు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు అవార్డులు అందజేత



రామచంద్రపురం ఎస్ఐ సురేష్‌బాబుకు రివార్డు అందజేస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-రామచంద్రపురం

చోరీ కేసులో నిందితులను అరెస్ట్ వారిని నుంచి నగదు స్వాధీనం చేసుకున్న రామచంద్రపురం పట్టణ ఎస్ఐ సురేష్ బాబు జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్ అభినందించి శనివారం రివార్డు అందజేశారు. పట్టణంలోనే మోటార్ సైకిల్ డిక్కి నుంచి నగదు దొంగతనం కేసులో ఉత్తరప్రదేశ్ కి చెందిన దొంగలను త్వరితగతిన గుర్తించి దొంగలించిన సొమ్ము రూ.3,55లక్షలను రికవరీ చేసిన ఎస్ఐ డి. సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్స్ వీరబాబు, మల్లిఖార్జునరావు, కానిస్టేబుల్స్ జగదీష్, సూరిబాబు, అనిల్, హోంగార్డ్ మహేష్‌లను జిల్లా ఎస్‌పి అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు కషి చేసిన వీరందరినీ ఎస్పీ అభినందించారు.

మండపేట పోలీస్ బృందానికి అభినందన

ప్రజాశక్తి-మండపేట

అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించి నగదు బహుమతి జిల్లా ఎస్‌పి శ్రీధర్ అందజేశారు. గత నెల 19న స్థానిక కృష్ణ థియేటర్ వద్ద



నగదు బహుమతి స్వీకరించిన మండపేట పోలీసు బృందంతో ఎస్‌పి

మోటార్ సైకిల్ డిక్కీలో పెట్టిన రూ.62వేల నగదు చోరీపై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పట్టణ ఎస్ఐ అశోక్ దర్యాప్తు లో భాగంగా రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ అశోక్ ఎఎస్ఐ చిన్నారావు, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు కానిస్టేబుళ్ల జి.రమేష్, ఎస్.బ్లేసెస్, సిహెచ్.ఏసు, ఎన్. సతీష్ లను శనివారం ఎస్‌పి శ్రీధర్ అభినందించి నగదు పరిష్కారం అందించారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎమ్.దుర్గారావు దొర అన్నారు. మామిడికుదురు మండలం నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాశర్లపూడి,1,2, మామిడికుదురు 1,2, మరియు నగరం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లలో శనివారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీల నమోదు, రక్త హీనత, కంటి వెలుగు, వర్షాకాలం ముందస్తు జాగ్రత్తలు, ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆయనమాట్లాడుతూ ప్రభుత్వ యాప్ లు ప్రతీరోజూ తప్పనిసరిగా ఉపయోగించాలని ఎఎన్ఎమ్, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లను ఆదేశించారు. ఆయన వెంట ఎంపిహెచ్ఇఒ ఆర్.రామకృష్ణ,



పాశర్లపూడి హెల్త్ సెంటర్ లో తనిఖీ నిర్వహిస్తున్న డిఎమ్‌హెచ్ఒ దొర

ఎమ్‌పిహెచ్ఒలు కె.త్రినాధరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, పిహెచ్ఎన్ జె.నారాయణమ్మ, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే బృందానికి కిట్లు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా మండలం లో భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా రీ సర్వే బందానికి శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో సర్వే కు సంబంధించి కిట్లను తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సుబ్రహ్మణ్యం,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎంవి.రమణ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం డిపో నుంచి శనివారం 36 మంది యాత్రికులతో అరుణా చల గిరి ప్రదక్షణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు బయలుదేరిందని డిపో మేనేజర్ మూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ టూరు నందు యాత్రికులు కాణిపాకం, శ్రీపురం మీదుగా అరుణాచలం చేరుకుని, తిరుగు ప్రయాణంలో కంచి, శ్రీకాళహస్తి క్షేత్రాలు దర్శించుకుని అమలాపురం చేరుకుంటారన్నారు. యాత్రికులకోసం ప్రతి నెలా అమలాపురం డిపో నుంచి బస్సు సౌకర్యం ఉందన్నారు. మరలా జులై 30న డిపో నుంచి ప్రత్యేక బస్సు బయలుదేరుతుందన్నారు. ఆన్ లైన్‌లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని, సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణఛార్జి నిమిత్తం పెద్దలకు రూ. 2950, పిల్లలకు రూ. 2200 అలాగే ఇంద్ర ఎసి బస్సులో పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు రూ.3వేలు అని, ఆసక్తి గల ప్రయాణికులు ఈ క్రింది ఫోన్ నంబర్లు 73829 09620, 99592 25550, 99592 25576 సంప్రదించగలరన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



అన్నాయిపేటలో మాట్లాడుతున్న జెసి ధ్యానచంద్ర, పాల్గొన్న మంత్రి వేణు


ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజా సమస్యలపరిష్కారం ప్రభుత్వం ప్రకటించిన జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జగనన్నసురక్ష గురించి వివరించారు. **అమలాపురం** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారు లందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి. విశ్వరూప్ పేర్కొన్నారు. శనివారం అల్లవరం మండలం తాటికొన, ఉప్పలగుప్తం మండలం , ఎన్. కొత్తపల్లి గ్రామ సచివాలయ క్యాంపు కార్యక్రమాల్లో పాల్గొని కుల ఆదాయ తదితర ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లా డుతూ సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు పౌర సేవలు సంతప్తి స్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో నెల రోజులపాటు జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమలాపురం ఒకటో వార్డు మెట్ల కాలనీ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో ఎంఎల్‌సి కె.సూర్యనారాయణరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్షా ద్వారా అర్హులుగా గుర్తించిన వారికి లబ్ధి చేకూర్చను న్నారన్నారు. మరో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల, పురపాలక సంఘ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైస్ చైర్మన్ నాని బాబు తదితరులు హాజరయ్యారు. **అయినవిల్లి** అయినవిల్లిలంక, అయినవిల్లి గ్రామల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ నాగలక్ష్మమ్మ అధ్యక్షుతన నిర్వహించారు. ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పాల్గొని అర్జీదారులకు మంజూరైన పలు రకాల ధ్రువపత్రాలను వారి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిడిఒ తాడి వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** జగనన్న సురక్ష పేదలకు రక్ష గా ఉంటుందని ఎంపిపి మార్గం గంగాధర్ రావు అన్నారు. ఖండ్రిగ గ్రామం సచివాలయం నందు జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, గొల్లపల్లి డేవిడ్‌రాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఎన్.కొత్తపల్లి సచివాలయం-1 లో ఎంపిడిఒ,కెఎస్ గౌరీ కుమారి అధ్యక్షతన శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి పాల్గొని పలువురికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అర్హత కలిగి ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని అధికార యంత్రాంగం గుర్తించి వారికి పథకాలు అందించడం ఈ కార్యక్రమంలో జరుగుతుందన్నారు.కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఆలస్యం కాకుండా ఉచితంగా ఆయా ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంచే చిట్టికుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసు రాజు, తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ప్రభుత్వం నెల రోజుల పాటు ఉచితంగా మీకు అవసరమైన సర్టిఫికెట్ లు అందించే గొప్ప కార్య క్రమం జగనన్న సురక్ష అని జిల్లా జెసి ధ్యాన చంద్ర అన్నారు. రామచంద్రపురం మండలం లోని అన్నాయిపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం లోనూ 13 రకాలైన సర్టిఫికెట్లు పొందేందుకు అవకాశం ఉందని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మంత్రి వేణు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా అవసరమైన సర్టిఫికెట్లు పొందేందుకు వైసిపి ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యురాలు మెర్నీడి వెంకటేశ్వరరావు, అన్నాయిపేట సర్పంచ్ దొరబాబు, వైసిపి నాయకులు టేకుమూడి సత్యనారాయణ, వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఆర్‌డిఒ పి.సింధు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ కె.జాన్ లింకన్ అధికారులకు పిలుపు నిచ్చారు. పెదపల్లలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహర్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నెక్కంటి బుజ్జి వైసిపి



ఎన్.కొత్తపల్లిలో పాల్గొన్న మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు హిమాన్షు శుక్లా

గ్రామ అధ్యక్షులు గొడితి వెంకన్న, ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకర ప్రసాద్, శాఖల అధికారులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గరెడ్డి అన్నారు శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని పేరవరం బొబ్బర్లంక గ్రామాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు బాణం సాయిబాబా, ఎంపిపి కుండా అన్నపూర్ణ, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్ ఎంపిడిఒ నాతి బుజ్జి తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సీతారామ కమ్యూనిటీ హాలులో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగనన్న సురక్షలో భాగంగా వివిధ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



అయినవిల్లిలంకలో పలు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు



శ్రీనివాసులు దంపతులను సత్కరిస్తున్నశాస్త్రవేత్తలు

ఉద్యోగ విరమణ చేసిన శ్రీనివాసులకు సత్కారం

ప్రజాశక్తి-అంబాజీపేట

వైయస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలో గల ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతిగా విధులు నిర్వహించిన డాక్టర్ బి.శ్రీనివాసులు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ప్రతిభా పురస్కారాలు పొంది ఫౌండేషన్ అవార్డులు అందుకున్న అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు వాణి రమ దంపతులను, అలాగే టైం స్కేల్ వర్కర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన జి.సీతా రత్నంలను శనివారం శాస్త్రవేత్తలు పరిశోధన స్థానం ఉద్యోగులు సత్కరించారు. డాక్టర్ ఎల్.నారం నాయుడు డాక్టర్ కరుణశ్రీ, నూతన అధిపతి డాక్టర్ ఎన్.బి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్టుకు పాసర్లపూడి బాడవ వాసులు యేరుబండి లక్ష్మయ్య, రామలక్ష్మి దంపతులు శనివారం రూ.20,011 విరాళం అందజేసినట్లు సహాయ కమిషనర్ జి.మాధవి తెలిపారు దాతకు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామివారి చిత్రపటం అందజేశారు.

మందేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-కొత్తపేట

మందపల్లిలో మందేశ్వర (శనేశ్వర) స్వామిని శని త్రయోదశి సందర్భంగా అధిక సంఖ్యలోయాత్రికులు దర్శించుకున్నారు. దగ్గుపాటి వెంకటేశ్వరరావు, సంగీత దర్శకుడు మణిశర్మ, పలువురు ఉన్నతాధికారులు, జడ్జిలు తదితరులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. యాత్రికులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ఇఒ సింగం రాధా తెలిపారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆలమూరు

చొప్పెల్ల సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండపేట అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్ వర్మ శనివారం తెలిపారు. జొన్నాడ, మూలస్థానం, చొప్పెళ్ళ, బడుగువానిలంక, చెముడులంక, మడికి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. **ఆలమూరు** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలమూరు సిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ పి.గోపీ రామ్, చొప్పెల్ల పిహెచ్‌సిలో వైద్యాధికారిని డాక్టర్ సువర్చలా నాయుడు, పెద్దపల్ల పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ పి.భవాని శంకర్‌ల ఆధ్వర్యంలో రోగులకు వైద్య సేవలు అందించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్లు హిమబిందు, షమీ ఉన్నీస, రాహుల్, మనుదీప్, మేఘ స్పందన, సుదర్శన్ బాబు, మల్లికార్జునరావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎవివి.రాజా, సిహెచ్ఒ రాధాకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు పివి.రమణారావు, వెంకటేశ్వరరావు, పి.ఉమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక శ్రీసిద్ధార్థ హైస్కూల్లో జాతీయ వైద్య దినోత్సవ వేడుకలు ఆసంస్థ అధినేత ముల్లారావు సమక్షంలో శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, టీచర్స్ పాల్గొన్నారు. **ఆత్రేయపురం** వైద్యుల దినోత్సవాన్ని ఆత్రేయపురం పిహెచ్‌సిలో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యురాలు సుస్మితను సత్కరించినారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పేరూరి నాగేశ్వరరావు, కార్యదర్శి పట్నాల నాగరాజు, కోశాధికారి వెచ్చ నాగ వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ర్యాలి గ్రామం స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద డాక్టర్స్ డే సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ కష్ణ సౌజన్యంతో పేదలకు ఉచిత ఫిజియోథెరపీ మెటీరియల్, బి కాంప్లెక్స్ టానిక్స్ అందజేశారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి కాలినడకన వెళ్లే యాత్రికులకు ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు. **మండపేట** మండపేట, ఆలమూరు మండలాల పిఎంపి అసోసియేషన్ నాయకులు జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను మండపేట లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి, డాక్టర్ బిక్కిన గోపాల కృష్ణ, డాక్టర్ బిక్కిన పద్మా గోపాలకృష్ణ, డాక్టర్ కిరణ్ కుమార్ లను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి



పెదపల్ల పిహెచ్‌సిలో డాక్టర్స్ డే

మారిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బల్లా వెంకటరవణ, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** అంగర పిహెచ్‌సిలో డాక్టర్స్ డే ఘనంగా జరిగింది. పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమల్ల రాంబాబు ఆధ్వర్యంలో ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్. టి రామారెడ్డిని, మండలప్రధాన కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మండపేట వైద్యులను సత్కరిస్తున్న పిఎంపిలు




మడికి వద్ద అవగాహన కల్పిస్తున్న డిటిఒ ప్రతాప్

రహదారి నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆలమూరు

జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రతి వాహనం తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, రహదారిపై వ్యతిరేక ప్రయాణం చట్టరీత్యా నేరమని జిల్లా రవాణ శాఖ అధికారి అశోక్ ప్రతాప్ అన్నారు. జొన్నాడ నుంచి మడికి వరకు గల 216ఎ జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో వెళ్తున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డ్రైవర్లకు మండపేట రవాణా శాఖ అధికారి నాగేశ్వరరావుతో కలిసి వివిధ కూడళ్లలో శనివారం ఆయన అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యతిరేక దిశలో వస్తున్న వాహనాల వలనే జాతీయ రహదారిపై ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారిపై ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) గుర్తించామన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ 'నిజం'



జీతం లేదురా... మొత్తం చెత్తపన్ను కింద రికవరీ చేశారు..!!

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి సెంటర్ జాతీయ రహదారిపై రావులపాలెం వైపు వస్తున్న లారీ డివైడర్ దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో సంఘటనా స్థలంలోనే మరణించారు. పాలకోడేరు మండలం వేండ్ర గ్రామానికి చెందిన పాల నరసింహమూర్తి (65) గ్రామంలో ఉన్న కూతురును చూడటానికి వచ్చారు. జాతీయ రహదారి డివైడర్ దాటి వెళుతుండగా లారీ ఢీకొని మృతి చెందినట్లు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వికేరాయపురం- మాధవపట్నం కెనాల్ రోడ్డులో శనివారం గుర్తు తెలియని సుమారు 50 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని వివరాలు తెలిసినవారు సిఐ కె.దుర్గాప్రసాద్ 940796568, 9701626505 నెంబర్లలో సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

యువతి అదృశ్యం పై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

యువతి అదృశ్యంపై సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు వారి వివరాలు ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలు బంధువుల ఇంటిదగ్గర వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో శనివారం యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

రాలని చినుకు.. కరెంటు షాకు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తొలకరి చినుకులు రాకపోవడంతో అన్నదాతల్లో కలవరం మొదలైంది. ఏరువాక పౌర్ణమి అనంతరం వర్షాలు పడడం ప్రతి సంవత్సరము పరిపాటి. ఈ ఏడాది జులై వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఖరీఫ్‌కు ప్రణాళికలు సిద్ధం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే జూన్ 1 నుంచి కాలువలకు నీరు విడుదల చేస్తోంది. రైతుల అవసరాలకు తగ్గట్లుగా ఎరువులు అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు రైతు భరోసా పథకం ద్వారా రైతులకు నగదు అందజేసింది. ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించడంలోనూ, బ్యాంకు రుణాలు అందించడంలోనూ కౌలు రైతులకు ప్రభుత్వం ఈ ఏడాది కూడా నిర్లక్ష్యం వెంటాడింది. గోదావరి ఆయకట్టులో నీటి లభ్యత ఉండటంతో అక్కడక్కడ సాగు మొదలైంది. ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా సుమారు 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతోంది. దీనిలో 65 వేలకు పైగా ఎకరాలు మెట్ట భూమిలో సాగుతుంది. అత్యధిక మంది రైతులు ఇప్పటికీ నార్లు వేయలేదు. మరోవైపు విద్యుత్ శాఖ అధికారులను నిర్లక్ష్యం వెంటాడుతోంది. నీటి లభ్యతను బట్టి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా సాగునీటి బోర్లకు 5 హెచ్‌పి 10 హెచ్‌పి మోటార్ల ఏర్పాటు చేసుకుని రైతులు జలవనరులను సద్వినియోగం చేసుకుంటారు. వ్యవసాయ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సకాలంలో మంజూరు చేయడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి త్వరితగతిన కలెక్షన్లను మంజూరు చేయాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు.

అమ్మ ఒడి నగదు కోసం ఎదురుచూపులు

అమ్మ ఒడి పథకం నగదు కోసం లబ్ధిదారులు



ఎదురుచూస్తున్నారు. ఈ నెల 28న రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి పథకం పేరుతో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేల చొప్పున జమ చేస్తున్నామంటూ అట్టహాసంగా ప్రారంభించింది. జులై ఒకటో తేదీ వచ్చిన జిల్లాలో అనేకమందికి ఎప్పటికీ నగదు జమ కాలేదు. దీంతో సమీపంలోని సచివాలయాలకు క్యూ కడుతున్నారు. అక్కడ వెల్ఫేర్ అసిస్టెంట్లను కలిసి ప్రాసెస్ స్టేటస్ అడిగి తెలుసు కుంటున్నారు. అక్కడి సిబ్బంది త్వరలో వస్తాయంటూ సమాధానం ఇవ్వడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. సాంకేతిక కారణాలు సైతం లబ్ధిదారులకు అర్హతను దూరం చేశాయి.

విద్యుత్ ఛార్జీలపై సర్వత్రా ఆందోళన

విద్యుత్ ఛార్జీల పెంపు వినియోగదారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. యూనిట్‌కు ఏకంగా 80 పైసలు చొప్పున పెంచడంతో అధికంగా కరెంట్ బిల్లులు వస్తున్నాయి. రాబోయే నాలుగేళ్ల పాటు ఈ విధంగానే వసూలు చేస్తామని ప్రకటించడం కలవరానికి గురి చేస్తోంది. పల్లెల నుంచి పట్టణాలకు ఉపాధి కోసం వచ్చే మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలు అద్దె ఇళ్లల్లో ఉండడం పరిపాటి. ఐదేళ్ల క్రితం వినియోగించిన కరెంటుకు తాజాగా అద్దెకున్న వారిపై విధించడం విమర్శలకు దారి తీస్తోంది. గతంలో ఎవరో వినియోగించిన విద్యుత్‌కు తాము ఎలా చెల్లిస్తామని ఇంటి యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు యజమానుల వద్ద కూడా సమాధానం లభించడం లేదు. మరోవైపు చిరు పరిశ్రమలకు సైతం ఈ నిర్ణయం శరాఘాతంగా మారింది. కుటీర పరిశ్రమలకు కొన్ని సంవత్సరాలుగా ప్రోత్సాహం లేకపోవడంతో కునారిల్లుతున్నాయి. కొన్ని మూతపడగా మరికొన్ని ఆర్థికంగా ఇబ్బందులు ఉంటున్నాయని యజమానులు చెప్తున్నారు. జిల్లాలో వ్యవసాయ రంగం తర్వాత ఆక్వా రంగం, పౌల్ట్రీ పరిశ్రమ తర్వాత స్థానంలో ఉన్నాయి. ఆక్వా రంగానికి రాయితీలు కల్పిస్తున్నప్పటికీ వివిధ కారణాల పేరుతో అర్హులకు సైతం ప్రభుత్వం కోత విధిస్తుంది. పౌల్ట్రీ రంగానికి రాయితీలు లేకపోవడంతో ఇప్పటికే ఆర్థికంగా ఆ రంగం కుదేలైంది. తాజా నిర్ణయం గోరుచుట్టుపై రోకలి పోటులా మారిందని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆందోళనలు

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన విషయం విదితమే. ఆనాటి పోరాటాల ఫలితంగా చంద్రబాబు 9 ఏళ్ల అధికారానికి దూరమయ్యారు. అభివద్ధి సంక్షేమం అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం సైతం కేంద్రంలోని బిజెపి విధానాలని ఏకపక్షంగా రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే విద్యుత్ ఛార్జీల పెంపు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. ఈ పోరాటంలో ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, వివిధ పార్టీల మద్దతును కూడగడుతున్నాయి. ప్రజలకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్నా యి.

యానాం వార్తలు



డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వైద్యులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - యానాం

జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్లను శనివారం ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు పులవర్తి శ్రీను మాట్లాడుతూ మనిషికి ప్రాణం పోసేది దేవుడైతే.. ఆ మనిషి ప్రాణాన్ని కాపాడేది డాక్టర్ అని అన్నారు. సమాజంలో డాక్టర్స్ వత్తి ఎంతో పవిత్రమైందన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దంగుడుబియ్యం సత్యనారాయణ, సతీష్ చంద్ర, చెక్కల అరుణ్ కుమార్, నిరంజన్, రామకష్ణ, రాజాబాబు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మున్సిపాలిటీ, ప్రజా పనుల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం సిఎస్ఆర్ నిధులు సుమారు రూ.కోటీ 49 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో కామరాజ్ నగర్, జిఎన్ నాయుడు కాలనీ, మెట్టకూరు రాజరాజేశ్వరి నగర్, బెజవాడ గార్డెన్స్, నవాజ్ గార్డెన్స్ లేఔట్, దోబీ స్ట్రీట్, త్యాగరాయ వీధి, చిల్డ్రన్స్ పార్క్, పెదపూడి స్ట్రీట్ తదితర గ్రామాల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు, బిటి రోడ్లు వెయ్యనున్నట్టు తెలిపారు.

ఆలయ సముదాయ కమిటీ రద్దు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరిలో ఉన్న పలు ఆలయాల కమిటీలతో పాటు యానాంలో శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయ కమిటీని రద్దు చేస్తూ మద్రాస్ హైకోర్టు తీర్పునిచ్చిందని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. కమిటీ నియామకం నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని మద్రాస్ హైకోర్టులో ఎంఎల్ఎ అశోక్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రద్దయిన దేవస్థానం కమిటీ నుంచి వెంకటేశ్వర స్వామి వారి నగలు, భూములు, ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భేటీ బచావోపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నవర జెడ్‌పి ఉన్నత పాఠశాలలో వేట్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.ప్రశాంత్ అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావోపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం-1994, బేటీ బచావో, బేటీ పడావో నినాదంతో 8, 9, 10వ తరగతి బాలికలకు వివరించారు. బాలికల ఆరోగ్యం, పోషణ, బాల్య వివాహాల నివారణ, బాల్య వయస్సులో అబార్షన్లు, బాలికల చదువు, అభివద్ధి, సామాజిక భద్రత, రక్షణ, మొదలయిన అంశాలపై అవగాహన, సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సబ్ సెంటర్ల వద్ద, అంగన్‌వాడీ సెంటర్లలో మహిళలు, యుక్త వయస్సు అమ్మాయిలను సమావేశపరచి వారికి మహిళా సాధికారత, మహిళా ఆరోగ్యం, పోషణ, రక్షణ, సామాజిక భద్రత, వివాహ వయస్సు, కుటుంబ సంక్షేమం దిశ చట్టం మొదలయిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కష్ణారావు, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, ఎఎన్‌ఎం వీరమణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగిలోని తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైసిపిలో చేరినట్లు స్థానిక వైసిపి నాయకులు బూరెల వెంకటరాజు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పులప కూర చిన్నబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 20 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శివాజీ గణేష్, ఉప సర్పంచ్ స్వర్ణ రాజు, గోవిందు, కాపవరపు శ్రీదేవి, వారా సూర్యకుమారి, మాస శ్రీనివాస్, నూకరాజు, దిమ్మల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎ.వేమవరం పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలోఏడు తాటాకిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ముందుగా ఒక ఇల్లు అంటుకోవడంతో చుట్టుపక్కల ఇళ్ళకు మంటలు వ్యాపించాయి. అగ్ని మాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసేంది. అగ్ని ప్రమాదానికి సమీపంలోనే పెట్రోల్ బంక్ ఉండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పెట్రోల్ బంక్ లోకి మంటలు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి కారణం మానవ తప్పిదమే అని స్థానికులుచెబుతున్నారు. ఈ ప్రమాదంలో కమ్మసత్తి నాగరాజు, కమ్మసత్తి దుర్గ ప్రసాద్, నల్లపా గోగులు, కమ్మసత్తి ఏడుకొండలు, కమ్మసత్తి చిన్న కి చెందిన 5 ఇళ్లు అగ్నికి ఆహుతి అవ్వగా కట్టు బట్టలతో మిగిలారు. ఈ ప్రమాదంలో మరో రెండు ఇళ్ళు పాక్షికంగా మంటల్లో చిక్కుకొనగా అప్పటికే అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

నిత్యావసరాల అందజేత

రెడ్ క్రాస్ సభ్యులు లింగోలు పండు, తాతాజి లు రెడ్ క్రాస్ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణకు ఈ ఘటనను తెలియజేశారు. రెడ్‌క్రాస్ సభ్యులు ఈ ఘటనను కలెక్టర్‌కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకి 20 కేజీలు డ్రై రేషన్ కిట్టు , ఒక టార్పాలిన్ , ఒక వంటసామాగ్రి కిట్టు (32 వస్తువులు), ఒక శానిటేషన్ కిట్టు లను మంత్రి పినిపే విశ్వరూప్ చేతులుమీదగా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పిన్నమరాజు శ్రీనివాస రాజు, సెక్రటరీ డా.పియస్ శర్మ, జాయింట్ సెక్రటరీ యమ కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు

గోకవరం : మండలంలోని కామరాజుపేట శ్మశాన వాటికలో మండల పరిషత్ నిధులతో శ్మశానంలో చేపట్టిన అభివృద్ధి పనులకు శనివారం గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ, సర్పంచ్ అడపా వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కామరాజుపేట కాపుల వీధిలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, శ్మశానంలో వాటర్ ట్యాంక్ పనులు చేపట్టామన్నారు. రాజమండ్రపు సుబ్బారావు, గుల్లంపూడి నాగేశ్వరరావు శ్మశాన వాటిక సమస్యను ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఎంపిపి స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపికి, జడ్‌పిటిసికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మజ్జురి అప్పారావు, సింబోతుల అచ్చిరాజు, నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు,.

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం స్థానిక చల్లావారి కళ్యాణ మండపంలో అధ్యక్షుడు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖ డాక్టర్ డాక్టర్ ఐవి.రావు, డాక్టర్ సిసిఎస్ శర్మ, డాక్టర్ వాడ్రేవు రవి, డాక్టర్ యమ్.బి.ఆర్ శర్మ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐవి రావు మాట్లాడుతూ, వైద్యులు సమాజంలో తమ వత్తి పట్ల మీ నిబద్ధతతో పని చేస్తూ, రోగులకు అన్నివేళాల అందుబాటులో ఉంటూ, అనేక సేవ చేస్తున్నారని తెలిపారు. ఈరోజుల్లో ప్రజలు అనేక కారణాల వల్ల, అనేక రోగాల బారిన పడుతున్నారని వారి సేవలు చేయడానికి ఎప్పటికప్పుడు ఈ రంగంలో నిష్ణాతులైన డాక్టర్లు పుట్టుకొస్తున్నారన్న విషయం గుర్తు చేశారు. ముంజునూరి విశ్వేశ్వరరావు, డాక్టర్లు టివి.బాలకృష్ణ, టివి.వైజయంతి, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ మూర్తి, డాక్టర్ సింధు, డాక్టర్ నరసింహవర్ధన్, డాక్టర్ రమణ మూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

నిరుపేద మధ్యతరగతి రోగులకు సకాలంలో వైద్యం అందించడంలో ప్రభుత్వ వైద్యుల పాత్ర చాలా కీలకమయ్యిందని లయన్స్ క్లబ్ నేత డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు అన్నారు. డాక్టర్స్ డేని పురస్కరించుకుని ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రి వైద్యులు కెఎస్ఎస్.శైలజ, చిన్నారావు, సౌజన్య, బాలతేజ, రఘుపతి, రమేష్, సురేష్, షబానాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎడి వి.ప్రసాద్, జెఎన్ఎస్ శ్రీనివాస్, కోట కల్యాణ చక్రవర్తి, ఆదిమూలం కనక విజయ్, కప్పల నాగభూషణం, ఊర రాజబాబు, తాళ్లూరి బాలాజీరావు ఉన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

ప్రజాశక్తి-కోటనందూరు

రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతోందని టిడిపి నాయకురాలు యనమల దివ్య అన్నారు. శనివారం పాత కొట్టం, కెఎస్.కొత్తూరు గ్రామాల్లో టిడిపి నాయకుడు షేక్ నవాజ్ జానీ ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను వింటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో యనమల కష్ణుడు, మోతుకూరి వెంకటేష్, గాడి రాజబాబు, అంకమరెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు, పోతల సూరిబాబు, భీమిరెడ్డి అప్పలనాయుడు, రుతల శ్రీనివాస్, బోడపాటి సత్యనారాయణ, నెమ్మది సత్యనారాయణ లెక్కల భాస్కర్, అల్లంపల్లి నరసింహమూర్తి, భీమిరెడ్డి అప్పలనాయుడు, లగుడు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు : పొన్నాడ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. శనివారం చొల్లంగిలో రెండో రోజు గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పొన్నాడకు పలుచోట్ల ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బూరెల వెంకటరాజు, ఎంపిపి సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, కాపవరపు శ్రీదేవి, వారా సూర్య కుమారి, శివాజీ గణేష్, మాసా శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, టిల్లపూడి నాగేశ్వరరావు, రేపు మల్లీశ్వరి, పోతుల రత్నకుమారి, అంకాడి అంజిబాబు, కొపనాతి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, భూసారపు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, THEETI PAVANI, W/o. Theeti Vijaya Babu (Late), Aged about 37 Years, R/o. D.No. 66-25-17, Ramadasu Nagar, Ramadasupeta, Rajamahendravaram Urban, E.G. Dist, A.P. Have changed my name from **DEVA RADHA (Old Name) to THEETI PAVANI (New Name).** Hence here after all my documents and correspondence will be continue with my new name **THEETI PAVANI.**

పాణింగపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మం డలంలో పాణింగపల్లి గ్రామం లో జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎంపిపి పంపన నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో వీధి దీపాలు సమస్య పరిష్కారం అయిందని జగనన్న కాలనీలో అన్ని సదుపాయాలు వేగంగా కల్పించామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు ఓబులనేని వరలక్ష్మి, గ్రామ సర్పంచ్ చీకట్ల సునీత, గోపాలం, మండల ఉపాధ్యక్షులు నీతి పుడి మధుబాల వెంకట్రావు , సొసైటీ అధ్యక్షులు వైట్ల అచ్యుత రామ ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ గొడితి నాగేశ్వరరావు రావు పంచాయతీ వార్డ్ సభ్యులు, గహసారథులు సచివాలయ కన్వీనర్స్, వాలంటీర్లు, తహశీల్దార్ వైద్యనాథ్‌శర్మ, గ్రామకార్యదర్శి సీతా రామయ్య తదితరులుపాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు, లారీ ఢీ

గోపాలపురం : రెండు రోజులు గడవక ముందే చెక్‌పోస్టు సెంటర్ వద్ద ఆర్‌టిసి బస్సు, లారీ ఢీకొన్నాయి. రాజమహేంద్రవరం డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు జంగారెడ్డిగూడెం నుంచి రాజమహేంద్రవరానికి బయలు దేరింది.ఈ బస్సు గోపాలపురం చెక్‌పోస్టు వద్దకు చేరుకునే సరికి హైదరాబాదు నుంచి ఒడిశా వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారు.

వైసిపి పాలనలో దళితులపై పెరిగిన దాడులు

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని పలువురు అన్నారు. టిడిపి తరపున మండపేట తహాశీల్దార్ వ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. వైసిపి నాయకుల తీరుతో దళితులపై దౌర్జన్యాలు దాడులకు గురవుతున్నారు. వీటన్నింటినీ అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలం ఎస్‌సి సెల్ అధ్యక్షులు సాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపేట

కండ్రిగ శివారు అల్లపల్లి వారి పాలెం నందు జెడ్‌పి నిధులు రూ.3 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రములో ఎంపిపి మార్గాన గంగాధర్‌రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడ పాటి రమా దేవీ పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణం, డి.నెం.13-12-98/1, కాపురస్తులు, **తాడేల మోహనసూర్య ఆకాష్, తండ్రి: రమణ** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.పి7904564** ది.27.06.2023న నా యొక్క స్వగ్రామంలో అనగా నిడదవోలు బస్టాండ్ దగ్గర నుంచి మా ఇంటికి వెళ్ళుచుండగా దారి మధ్యలో నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

తాడేల మోహనసూర్య ఆకాష్, తండ్రి: రమణ

ఫోన్: 63628 96790

In The Court Of The Hon'ble IVth Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 1111/2021

Between:
Pennada Narasimha Murthy ***...Plaintiff***
AND
Yalagada Srinivas ***...Defendant***
TO:
Yalagada Srinivas, S/o. Rama Rao, Aged 30 Years, Private Employee, 1st Floor, D.No. 14-4-15, Munagalavari Veedhi, Ramakrishnarao Peta, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.26-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క **ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

D.SUBRAHMANYAM
V.V.V.S.L.KIRAN
M.DHANUNJAYA RAO
Advocate, Flot No.B4,
Devi Nivas, Subhadra Arcade,
Bhanugudi Centre, Kakinada.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. శనివారం స్థానిక 22వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.రామ్‌కుమార్, వైస్ ఛైర్ పర్సన్ పిల్లి గణేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ముక్కా దాలియ్య, మొండి మురళి పాల్గొన్నారు.

గోవిందరావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఆలమూరు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, పారిశ్రామిక వేత్త రెడ్డి గోవిందరావు సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కమ్మ సంఘం అధ్యక్షుడు బెజవాడ వెంకట్రావు వ్యాఖ్యానించారు. గుమ్మిలేరులో రెడ్డి గోవిందరావు సంతాప సభను శనివారం జరిగింది. సభకు రాష్ట్ర జిల్లా స్థాయి కమ్మ సంఘం నాయకులు పలువురు హాజరై గోవిందరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి కమ్మ సంఘం నాయకులు కోటేశ్వరరావు, కమ్మ సంఘం డైరెక్టర్ వంటిపిల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ' విద్యాసంస్థల ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహాత్మా గాంధీ విద్యాసంస్థలు ప్రారంభించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు కళాశాల ప్రాంగణంలో సెక్రటరీ, కరస్పాండెంట్ పిఎస్.రాజు అధ్యక్షతన ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యా ర్థులకు ఉపకారవేతనాలను అందించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు

75వ ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 216ఎ జాతీయ రహదారి ఈతకోట టోల్ మేనేజర్ కెవివిఎస్ఎన్.రెడ్డి, ప్లాజా మేనేజర్ నెహెమ్యా ఆధ్వర్యంలో శనివారం చెముడు లంక ఎస్టిఎస్ఎన్ఎమ్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం చక్రవర్తి, అకౌంటెంట్ సురేష్, సేఫ్టీ మేనేజర్ రాజా, హెచ్ఒయు రవితేజ, ఐఎం.మేనేజర్ రాజా, హెచ్ఆర్ రమేష్, పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, కాకినాడ
E.P. 168/2018 in O.S. 451/2014

Between:
యరమాటి రాంబాబు ...DHr
మరియు
గ్రంధి కాశీ అన్నపూర్ణ మరియొకరు ...JDrs
To,
1st JDr : గ్రంధి కాశీ అన్నపూర్ణ, W/o. రాజేశ్వర స్వామి, పెదబ్రహ్మదేవం, సామర్లకోట మండలం.
2nd JDr : గ్రంధి శ్రీనివాస్, S/o. రాజేశ్వర స్వామి, పెదబ్రహ్మదేవం, సామర్లకోట మండలం.

పై నెంబరు అమలు గ్రంథములో 1వ & 2వ JDrలు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.17-07-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ వాదన తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

BINDU SREE VEMURI
MVJR ASSOCIATES, Advocates
Flat No. B-1, Pydah Heights - II,
Ungaralavari Street, Salipeta,
KAKINADA. Cell: 94916 24206
Kakinada.
Dt: 01-7-2023

పదవ తరగతి మార్క్‌లిస్టు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన బయ్యి ప్రేమ్ కుమార్, తండ్రి: కేశవరావు అను నేను శ్రీ ఎం.వి.జి.కె.జెడ్.పి.పి. మలకపల్లి హై స్కూలు నందు 10వ తరగతి పాస్ అయి ఉన్నాను. నాయొక్క **మార్క్ లిస్టు రోల్ నెం. 2111124211** కలదు. నేను మా ఇంటి దగ్గర నుండి జిరాక్సు నిమిత్తం మోటారు సైకిల్‌పై తాళ్ళపూడి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ అడ్రసుకు తెలియజేయగలరు.

బయ్యి ప్రేమ్ కుమార్
తండ్రి: కేశవరవు, డో.నెం. 3-64,
తిరుగుడుమెట్ట గ్రామం, తాళ్ళపూడి మండలం,
తూ॥గో॥జిల్లా. సెల్: 98858 04273

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No.480/2019
E.P.No.94/2013
O.S.No.10/2011

పిటీషనర్లు /డి. హెచ్. ఆర్స్:
1) తాతపూడి సత్యనారాయణ (డైడ్)
2) తాతపూడి మరియమ్మ వగైరాలు
Vs
రెస్పాండెంట్లు /జె.డి.ఆర్స్:
వీధి కృష్ణమూర్తి, తండ్రి: వెంకన్న, 63 సం॥లు వయస్సు, హిందువు, వ్యవసాయం, కొమరగిరి, ఐ.పోలవరం మండలం, ముమ్మిడివరం జె.సి.జె.సి.

పై నెంబరు పిటీషనులో మేము 1వ డి.హెచ్.ఆర్.కు వారులము అయి ఉన్నాము. జె.డి.ఆర్. తాలూకు సేల్ సర్టిఫికెట్టు దాఖలా స్థిరాస్తిని OR 21 R 95 CPC ప్రకారం స్వాధీనము నిమిత్తం నోటీసు ఆర్డరు వేసినారు. మీకు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను సదరు నోటీసు పంపినప్పటికీ తీసుకోనందున, కాలయాపన చేయుచున్నందున సాధారణ పద్ధతిలో అమలు జరుగుట సాధ్యము గాక ఈ ప్రకటన ద్వారా మీకు **ది.13-07-2023 సం॥రం తేదీ వాయిదా అని తెలియపర్చడమైనది. కావున వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు పై పిటీషను గ్రంధము తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

వి.నాగేశ్వరరావు
పిటీషనరు తరుపు అడ్వకేట్,
అమలాపురం.
అమలాపురం,
28-6-23.
సెల్: 99488 82983

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P.No. 40/2023

బిట్వీన్:
కుంచే మాణిక్యాంబ **...పిటీషనరు**
(In the matter of minor (Late) Kunchey Venkata Vijay Kumar, Children of Kunchey Kumar Raja and Kunchey Manikyamba of Surampalem (V), Gandepalli (M), Kakinada District)
AND
నిల్ **...రెస్పాండెంటు**

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమారుడు అయిన కుంచే వెంకట విజయకుమార్ మైనరు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఈమె కుమార్డు చదువులు తదితర ఖర్చుల నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయంపైన ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది.05-07-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

SCHEDULE: Kakinada District, Gandepalli Mandal, Surampalem Panchayat, Peddapuram Sub-Registrar, Surampalem Village, Zeroyithi Pallam, R.S.No. 195/18A in Ac.6-55 Cents in Ac.3-19 Cents in out of Ac.1-50 Cents are 0-606 Hectors situated with the following boundaries:
East: Balla Krishna, Chundru Sriramam's Vehicle root (Bandi Dari). ***South:*** Kunchey Srinivas Land. ***West:*** Except My Remaining Land. ***North:*** Puntha. Total Extent Ac.1-50 cents are 0-606 hectors share to late Kunachey Kumar Raja)
The above boundaries Ac.1-50 cents or 0-606 hectors share or all easimentary rights usual rights etc.

సకురు దుర్గారావు
అడ్వకేట్, డో.నెం. 9-7-2,
శ్రీమారుతి రైస్‌మిల్లు ఎదురుగా,
కొత్తపేట, పెద్దాపురం.
సెల్: 99490 91423

చట్టాలపై అవగాహన అవసరం

ఆలమూరు : పారా లీగల్‌గా నియమితులైన వారికి న్యాయసేవలతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సివిల్ కోర్టు జడ్జి డాక్టర్ దీపాదైవకృప అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రత్యేక శిక్షణా తరగతుల్లో ఆమె మాట్లాడారు. న్యాయసేవాధికార చట్టం 1987, నల్సా సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎపిపి ఆకుల శ్రీరాములు, బార్ అసోసియేషన్ సభ్యులు కె.నారాయణ రెడ్డి, కె.భీమశంకర రావు, అంగర సత్యనారాయణాచార్యులు, అంగర బిందు మాధవరావు, కె.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రులో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఉండ్రాజవరం : మండలంలోని తాడిపర్రులో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపిటిసి మాజీ సభ్యులు కరుటూరి వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన
THE JAGGAMPETA LARGE SIZED CO-OPERATIVE CREDIT SOCIETY LTD.,
NO.C122, JAGGAMPETA-533 435, JAGGAMPETA MANDAL, E.G.Dt.,

జగ్గంపేట మండలం, ఇర్రిపాక గ్రామస్తులు **శ్రీమతి రంధి వేణమ్మ, భర్త: ముత్యాలరావు** గారు మా **జగ్గంపేట విశాల సహకార పరపతి సంఘం లి.నెం. సి122** నందు దీర్ఘ వాయిదా (ఎల్.టి) అప్పు కొరకు దరఖాస్తు చేసియున్నారు. వార్కి ప్రత్తిపాడు మండలం వాకపల్లి గ్రామంలో ఖాతా నెం. 155, సర్వే నెం. 106/2లో య.0-50లు భూమి కలదు. ఈ భూమి తాలూకు ఒరిజినల్ డాక్యుమెంటు నెం.180/1987 పోయినవి అని తెలియజేసినారు. కావున ఈ డాక్యుమెంటు ఎవరికైనా దొరికినచో మరియు ఈ భూఇ పై ఎవరికైనా ఏవిధమైన ఇబ్బంది ఉన్న ఎడల మాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు.., **సంఘ ముఖ్య కార్యనిర్వాహణాధికారి**
జగ్గపేట ఎల్.ఎస్.సి.ఎస్. సెల్: 73962 60371